క్లుప్తంగా

ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



వినతిపత్రం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

జగిత్యాల: ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 20 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయంచేసేలా చూడాలన్నారు. స్పందించిన జీవన్‌రెడ్డి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు చెల్లించేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజు, శంకర్, బాలు, మల్లేశం పాల్గొన్నారు.

నృసింహుని సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు



ధర్మపురి ఆలయంలో విప్ పూజలు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం సన్నిధిలో శుక్రవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం పక్షాన సాంప్రదాయ సాధారణ రీతుల్లో స్వాగతం పలికారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్, స్వామివారి శేష వస్త్రం కప్పి చిత్రపటం, ప్రసాదాలను అందజేసారు. కార్యక్రమంలో వేదపండితులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

గణేశుడి మంటపాల వద్ద పూజలు

పెగడపల్లి: మండల కేంద్రంలోని పలుచోట్ల యువజన సంఘాల అద్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశుడి మంటపాలను ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్ శుక్రవారం దర్శించుకుని పత్యేక పూజలు చేశారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

జగిత్యాల: విప్లవ యోధుడు సీతారాం ఏచూరి అని ఆయన మరణం దేశ ప్రజలకు తీరనిలోటని సీపీఎం నాయకులు అన్నారు. శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొప్ప ఆర్థిక వేత్తగా, సంఘ సంస్కర్తగా, సామాజిక కార్యకర్తగా, పేదల పక్షపాతిగా అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఆయన మరణం భారతదేశ రాజకీయాలకు, పేద ప్రజలకు తీరని లోటని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలకృష్ణ, పుప్పాల శ్రీకాంత్, తిరుపతి నాయక్, గర్వందుల రమేశ్ పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం



కార్గో సేవలు ప్రారంభిస్తున్న రామారావు

వెల్గటూర్ : మండల కేంద్రంలో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభించినట్లు ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ ఏటీఎం వి.రామారావు తెలిపారు. ఈ కార్గో సేవలు కేవలం రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు కూడా ఆర్టీసీ కార్గో సేవలు అందిస్తుందని తెలిపారు. కావున వెల్గటూర్ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కార్గో లాజిస్టిక్ సేవలు వినియోగించుకోవాలన్నారు. వివరాలకు ఆర్టీసీ కార్గో ప్రతినిధి బి.నరేష్‌ను సంప్రదించాలని ఏటీఎం రామారావు తెలిపారు. కార్యక్రమంలో సేల్స్ టీం లీడర్ రాజు, సేల్స్ టీం మెంబర్ రమేశ్, ఆపరేషన్ టీం మెంబర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

కోరుట్ల: ఖమ్మం వరద బాధితులకు కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రూ. 20 వేల విరాళంను శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ రావుకు అందించారు. ఈ విరాళాన్ని తహసీల్దార్ ద్వారా ఖమ్మం వరద బాధితులకు పంపించనున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు.



జగిత్యాల అగ్రికల్చర్: దీపాలంకరణలో మహిళలు



మల్లాపూర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న మహిళలు



రాయికల్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న యువకులు



మెట్‌పల్లిలో 101 నైవేద్యాలు సమర్పణ

అన్నదానాలు.. ప్రత్యేక పూజలు

జగిత్యాలరూరల్/జగిత్యాల అగ్రికల్చర్/జగిత్యాలటౌన్/కోరుట్ల/మెట్‌పల్లి/రాయికల్/ధర్మపురి/ సారంగాపూర్/మల్లాపూర్/పెగడపల్లి:

జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద శుక్రవారం కుంకుమపూజలు నిర్వహించి అన్నదానాలు చేశారు. ప్రజాప్రతినిధులు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



జగిత్యాలటౌన్: వినాయకనగర్ లో కుంకుమపూజలో మహిళలు



ధర్మపురిలో మహిళల కుంకుమార్చనలు

విద్యార్థినికి కలెక్టర్ అభినందన

జగిత్యాల: 2022-23 విద్యా సంవత్సరంలో ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ కాంపిటేషన్స్‌లో భాగంగా జగిత్యాల జిల్లా నుంచి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని గోదూరు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని నవ్యశ్రీ జాతీయస్థాయికి ఎంపికైంది. నవ్యశ్రీ ఈనెల 17, 18 తేదీల్లో న్యూఢిల్లీ ప్రగతి మైదాన్‌లో జరిగే 11వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డ్స్ ఎగ్జిబీషన్ పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థి నవ్యశ్రీని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించి, జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఈవో జగన్మోహన్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, హెచ్‌ఎం బండారు రఘు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు

సారంగాపూర్: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు కదలివచ్చారు. గంటల్లో పరిసరాలు పరిశుభ్రంగా మార్చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రి చుట్టూ పరిసరాలు పిచ్చిమొక్కలు, చెట్ల, చెత్తతో అపరిశుభ్రంగా ఉండడంతో కలెక్టర్ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయించాలని ఆదేశించారు. స్పందించిన జిల్లా మాతాశిశు సంరక్షణాధికారి డాక్టర్ జయపాల్‌రెడ్డి, ఎంపీడీవో గంగాధర్ అప్పటికప్పుడు శుభ్రం చేయించారు. వైద్యసిబ్బంది కూడ చెట్లు, ముళ్లపొదలు తొలగించడానికి శ్రమించారు.

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలపై అవకాశం

ధర్మపురి: ముసాయిదా జాబితా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే తెలుపుటకు అవకాశం కల్పించామని ఎంపీడీవో రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితా విషయంలో ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 14 నుంచి 21 వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెలుపవచ్చని పేర్కొన్నారు. ఎంపీవో నరేశ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మహేశ్ పాల్గొన్నారు.

పెగడపల్లి: గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా తయారు చేసిన ఓటర్ ముసాయిదాను శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్ విడుదల చేశారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్ల వివరాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు అతికించారు. ఈ నెల 28న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్గటూర్ : త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాను శుక్రవారం వెల్గటూర్ గ్రామపంచాయితీ కార్యాలయం నోటీస్ బోర్డుపై గ్రామ పంచాయతీ కార్యదర్శి హఫీజ్ ప్రదర్శించారు. ఓటర్ జాబితాలో సవరణలకు ఈ నెల 21వ తేదీ వరకు గడువు ఉన్నట్లు హఫీజ్ తెలిపారు.

కథలాపూర్: మండలంలోని గ్రామాల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాలను శుక్రవారం అధికారులు ప్రదర్శించారు. ఓటరు జాబితాలపై అభ్యంతరాలుంటే ఈనెల 21వ తేదిలోగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తెలపాలని ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్ పేర్కొన్నారు.

మల్యాల: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలుపాలని ఎంపీడీవో స్వాతి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ ఆవరణలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు.

మెట్‌పల్లిరూరల్: మండలంలోని గ్రామాల ఓటర్ ముసాయిదా జాబితా సిద్ధమైంది. ఈ మేరకు మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంతో పాటు,మండలంలోని 23 గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో ముసాయిదా ఓటర్ జాబితాను అధికారులు శుక్రవారం ప్రదర్శించారు.

బుగ్గారం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుగ్గారం గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను వార్డుల వారీగా ప్రకటించినట్లు కార్యదర్శి అక్బర్ తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ లోపు జీపీలోగానీ,ఎంపీడీవో కార్యాలయంలో గానీ రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా టౌన్-3 సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, కేవీ చల్‌గల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ రాజిరెడ్డి తెలిపారు. మోతె సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు, టీఆర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, పొలాస సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు.

పెగడపల్లి: మండలంలోని ఎల్లాపూర్, లింగాపూర్, బతికపల్లి, పెగడపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుట్రాన్స్‌కో డీఈ వరుణ్‌కుమార్, ఏఈ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.

ఇబ్రహీంపట్నం: యామాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీశ్ తెలిపారు.

సారంగాపూర్: మండలంలోని సారంగాపూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యహ్నం 1 గంటల వరకు, రేచపల్లి సబ్‌స్టేషన్‌లో మధ్యహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ హరీష్, ఏఈ సతీష్‌లు తెలిపారు.

మల్యాల: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం 9.30గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీవో సీహెచ్.బాలలింగం తెలిపారు.

కుమ్మరిసంఘం మండల కార్యవర్గం ఎన్నిక



నియామక పత్రాలు అందిస్తున్న నాయకులు

బుగ్గారం: మండల కుమ్మరి సంఘ నూతన కార్యవర్గాన్ని జిల్లా కులసంఘ పెద్దల సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొడిమ్యాల రాజన్న,ఉపాధ్యక్షుడిగా ఎనగంటి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా సిరికొండ చిలుకయ్య,కేలేటి మొండయ్య,మూటపల్లి లక్ష్మి,గొల్లపెల్లి కొమురయ్య,విలాసాగరపు పోచరాజు ఎన్నికయ్యారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ, నాయకులు ఐలాపురం తిరుపతి,ఎలగందుల దుబ్బరాజం,రాజన్న,కేలేటి రమేశ్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఓ చోట మ్యాన్‌హోల్‌పై ఉన్న పైకప్పు దెబ్బతింది. , ఇప్పటికీ తిరిగి అక్కడా పైకప్పు ఏర్పాటు చేయలేదు. దీంతో ఏమాత్రం అజాగత్త్రగా వ్యవహరించిన ప్రమాదానికి గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే కొందరు ప్రమాదానికి గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే పై కప్పును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
మోహన్, మున్సిపల్ కమిషనర్, మెట్‌పల్లి సెల్ నం: 9866577636

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

మల్యాల: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని జిల్లా ఇన్‌చార్జి పీడీ రఘువరన్ అన్నారు. మల్యాల మండలం రామన్నపేటలో శుక్రవారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ అరుణ మహిళా సంఘం సభ్యురాలు బ్యాంకు లింకేజీ ద్వారా 4 లక్షలు రుణం తీసుకుని, క్యాంటీన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఏ చరణ్‌దాస్, స్త్రీనిధి ఆర్‌ఎం భూక్యా లాస్, ఏపీఎం రాజయ్య, సీసీ గంగారాజం, మల్లేశం, ప్రభాకర్, కృష్ణమోహన్, వీవోఏ పుష్పలత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు .



మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న పీడీ

సంక్షిప్త వార్తలు

గుర్రాలబాట పరిశీలన

మేడిపల్లి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మన్నేగూడెం గ్రామ పర్యటన సందర్భంగా గ్రామస్తులు గుర్రాలబాట దారి విషయంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అసలు గుర్రాలబాట విషయం ఏంటిదని ప్రశ్నించగా, గతంలో కొడిమ్యాల, భీమారం, కోరుట్ల మండలాల్లోని గ్రామాల నుంచి ప్రధాన దారుల్లో ఇదొకటని ఎమ్మెల్యే, విప్, ఆది శ్రీనివాస్‌కి మన్నేగూడెం గ్రామస్తులు వివరించగా, దీనిపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇరిగేషన్ అధికారుల మన్నేగూడెం గ్రామానికి వచ్చి నక్ష ప్రకారం గతంలో దారి ఉందని గురించినట్లు మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి తెలుపారు.

● పాఠశాలల్లో క్రీడా మైదానం ముఖ్యం

ఇబ్రహీంపట్నం: పాఠశాలల్లో క్రీడా మైదానాలు ముఖ్యం అని, కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేక విద్యార్థులు క్రీడల్లో రాణించడం లేదని ఎస్సై అనిల్ అన్నారు. మండలస్థాయి క్రీడాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. పూర్వ విద్యార్థులు అందజేసిన రూ. 15వేల విలువ గల మెడల్స్, కప్స్, జ్ఞాపికలు, మెమొంటోలను విజేతలకు అందచేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజన్న, పీడీలు , పీఈటీలు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

● మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడల్లో పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఖోఖో, లాంగ్ జంప్ అండర్ -14 విభాగంలో సత్తాచాటారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ అభినందించారు.

● లారీ బోల్తా.. తప్పిన ప్రాణాపాయం

బుగ్గారం/ధర్మపురి: మండలంలోని వెల్గొండ సమీపంలో జాతీయ రహదారి 63పై గురువారం సాయంత్రం టీఎస్ 07యూఎఫ్ 2948 అనే నంబరు గల ఇసుక లారీ అదుపుతప్పి బోల్తాపడింది. నిజామాబాద్‌కు ఇసుకను తరలిస్తున్న క్రమంలో వెల్గొండ స్టేజీ సమీపంలోకి రాగానే ప్రమాదం జరిగింది.రహదారిపై చెడిపోయిన కారు ఆగి ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి రోడ్డుకు పక్కనే గల గుంతలో లారీ పడిపోయినట్లు డ్రైవర్ తెలిపాడు.ఈ ఘటనలో డ్రైవర్ బాలాజీ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

● పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

కోరుట్ల రూరల్: మండలంలోని మోహన్‌రావుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. శుక్రవారం గ్రామంలోని ఒడ్డెర కాలనీలో హెచ్‌ఎం సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఒడ్డెర కాలనీలోని పెద్దలు, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో వసతులను వివరించారు. నాణ్యమైన ఉచిత విద్యతో పాటు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలి

జగిత్యాలటౌన్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా భర్తీకి నోచుకోని ఎంఈవో, డిప్యూటీ డీఈవో, జూనియర్ లెక్చరర్లు, డైట్ లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ప్రవీణ్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, సురేందర్, రాజేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

రాయికల్: ఇంజనీర్స్‌డే సందర్భంగా రాయికల్‌లో సివిల్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రెండో బహుమతి గర్ల్స్ హైస్కూల్ రాయికల్, మూడో బహుమతి ఇటిక్యాల మోడల్‌స్కూల్ విజేతగా నిలువగా వీరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవోచిరంజీవి, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, ఎస్సై అశోక్, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, నిర్వాహకులు ఇంజనీర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

కథలాపూర్: మండలానికి చెందిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితోపాటు మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు. బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌కు వెళ్లకుండా పోలీసులు ఆయా గ్రామాల్లో తిరిగి బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, గుండారపు గంగాధర్, నాగేశ్వర్‌రావు, ఎం.డీరఫీ, నాంపెల్లి లింబాద్రి, కల్లెడ శంకర్, రాయికంటి శేఖర్ ఉన్నారు.

● ఆధ్యాత్మిక వాతావరణంలో గణేశ్ నిమజ్జనం పూర్తి చేయాలి

జగిత్యాలటౌన్: ఆధ్యాత్మిక వాతావరణంలో గణేశ్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏసిఎస్ రాజు కోరారు. గణేష్ నిమజ్జనం జరిగే చింతకుంట చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యులు పరిశీలించారు. అనంతరం ఏసిఎస్ రాజు మాట్లాడుతూ సోమ, మంగళవారాల్లో జరిగే గణేష్ శోభాయాత్ర ఆద్యాత్మికత ఉట్టిపడేలా సాగేందుకు అందరూ సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోయిని పద్మాకర్, ఆంకారి సుధాకర్, జిట్టవేణి అరుణ్‌కుమార్, ఠాకూర్ కిషోర్‌సింగ్, మామిడాల రాములు పాల్గొన్నారు.

● రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

మేడిపల్లి: భీమారం మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గంగవేని సంతోష్, కొప్పుల రామ్ చరణ్ , లోలపు రాహుల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం ఆష్పాక్ హుస్సేన్ తెలిపారు. ఈనెల 14 15 16 తేదీలలో నిర్మల్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని పీఈటీ ప్రశాంత్ తెలిపారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

● బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలి

జగిత్యాల: బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలని లేబర్ కమిషనర్‌కు బీడీ కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చార్‌బాయ్ బీడీ వర్క్స్ జగిత్యాల రేంజ్ పరిధిలో కొన్ని నెలల నుంచి నాసిరకం తునికాకు వెయ్యి బీడీలకు తూకం వేస్తే 500 బీడీలకే వస్తుందని పేర్కొన్నారు. ఈ నాసిరకం దొడ్డు, నలుపు, గజ్జ పగుడులు రకాలుగా ఉండటంతో కార్మికులు నష్టపోతున్నారని చెప్పారు. ఇంకా గోదాముల్లో నాసిరకం నిలవలు బాగా ఉన్నాయి కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం డి.ముఖ్రం, సుతారి రాములు, కిరణ్‌కుమార్, రాజలింగు, ధర్మయ్య, వంశీకృష్ణ పాల్గొన్నారు.

● కైరిగూడెం కార్యదర్శి సస్పెన్షన్

రాయికల్: మండలంలోని కై రిగూడెం గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వెంకటేశ్ గ్రామంలో రిజిస్ట్రేషన్ నిమిత్తం కొందరి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు రావడంతో సంజాయిషి ఇవ్వాలని ఎంపీడీవో ఆదేశించినప్పటికీ సంజాయిషీ ఇవ్వకపోవడంతో విధుల పట్ల నిర్లక్ష్యం వల్ల కలెక్టర్ సస్పెండ్ చేశారు.

● రాయికల్ హిందీ దివస్ వేడుకలు

రాయికల్: పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ముందస్తు హిందీ దివస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ హిందీ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, ఉపాధ్యాయులు మహేశ్, స్రవంతి, మనీష, సంజన, శృతి,మమత పాల్గొన్నారు.

● చిరుత కలకలం..?

గొల్లపల్లి: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చిరుతపులి సంచరిస్తోందన్న వార్త కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకు మసీద్ సమీపంలో చిరుత కనిపించిందని గ్రామస్తులకు తెలిపాడు. దీంతో డయల్ 100కు సమాచారం ఇచ్చారు. పోలీసులు, అటవీ అధికారులు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆనవాళ్లు కనిపించకపోవడంతో గ్రామస్తులు ఎవరూ ఆందోళన చెందొద్దని జాగ్రత్తలు సూచించారు.

ప్రజాపాలనలో దరఖాస్తులకు అవకాశం

సారంగాపూర్: ప్రజాపాలనలో ఈ నెల 17 దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ఎంపీడీవోలు గంగాధర్, లచ్చాలు అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయం, బీర్‌పూర్ రైతువేదికల్లో మండల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని శాఖలపై వివరించారు. ట్రాన్స్‌కో ఏఈలు సతీష్, శ్రీనివాస్ మాట్లాడుతూ కొంత మంది లబ్ధిదారులకు వివిధ కారణాలతో గృహజ్యోతి పథకం వర్తించడం లేదని, దీనికి ఈ నెల 17న జరిగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు మాట్లాడుతూ రూ. 500కు వంటగ్యాస్ సిలిండర్ అందని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంఈవో వాసం భీమయ్య మాట్లాడుతూ టీచర్ల కొరత ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులకు సర్దుబాటు చేయడంతో పాఠశాలలు సాఫీగా సాగుతున్నాయన్నారు.సమావేశంలో ఎంపీవోలు శశికుమార్‌రెడ్డి, ఏవికేరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.